పాఠము 7: ఇప్పుడు ఆలకించుడి!

A. ప్రవక్తలపట్ల దుర్వ్యవహారము

1. యుగయుగములలో దేవుని ప్రవక్తలపట్ల జరిగిన ప్రవర్తనను యేసు ఏ విధముగా వివరించెను? మత్తయి 5:11-12; 23:37
2. మోషే ప్రవక్త ఏ విధముగా దుర్వ్యవహారమునకు గురయ్యెను? సంఖ్యాకాండము 12:1-2; 14:1-2, 10
3. బాప్తిస్మమిచ్చు యోహాను ప్రవక్త ఏ విధముగా దుర్వ్యవహారమునకు గురయ్యెను? మార్కు 6:17-20, 21-29
4. దేవుని గొప్ప ప్రవక్తయైన యేసు ఏ విధముగా దుర్వ్యవహారమునకు గురయ్యెను? మత్తయి 26:67; 27:30-31
5. దేవుని సత్యమును ప్రకటించినందుకు దుర్వ్యవహారమునకు గురైన మరికొందరు దేవుని ప్రవక్తల పేర్లు చెప్పుడి.
6. మన మధ్యలో సజీవులైన దేవుని ప్రవక్తలు లేకపోవచ్చును; అయినను దేవుని సందేశవాహకులలో కొందరిపట్ల మనము ఏ విధముగా దుర్వ్యవహరించు దోషులమగుదుము?
7. దేవుని వాక్యసత్యమును పంచుకొనినందుకు మీరు దుర్వ్యవహారమునకు గురైన ఒక సందర్భమును పంచుకొనుడి.
8. దేవుని వాక్యసత్యములను ఇతరులతో పంచుకొనినందుకు మనము దుర్వ్యవహారమునకు గురైనయెడల ఏ విధముగా స్పందించవలెను? మత్తయి 5:10-12; లూకా 6:23

B. ప్రవక్త సందేశమును నిర్లక్ష్యము చేయుట లేదా నాశనము చేయుట

1. యిర్మీయా ప్రవక్త ద్వారా ప్రేరేపింపబడిన సాక్ష్యమునకు ఇశ్రాయేలు నాయకులు ఏ విధముగా స్పందించిరి?
   యిర్మీయా 36:20-26
2. ప్రవక్తల సందేశములకు ఇశ్రాయేలీయులు చూపిన స్పందనను 2 దినవృత్తాంతముల గ్రంథకర్త (బహుశా ఎజ్రా) ఏ విధముగా వివరించెను? 2 దినవృత్తాంతములు 36:15-16
3. దైవసేవకుడైన స్తెఫను ప్రవచన సందేశమునకు యూదా నాయకులు ఏ విధముగా స్పందించిరి? అపొస్తలుల కార్యములు 7:54-60
4. ప్రభువు నుండి వచ్చిన సందేశమును ఆలకించుటకు నిరాకరించి, మీరు చెవులను మూసికొన్న ఒక సందర్భమును పంచుకొనుడి.

C. మార్గభ్రష్టులైన తన పిల్లలయెడల దేవుని కనికరము

1. యిర్మీయా ప్రవక్త గ్రంథపు చుట్టను యెహోయాకీము రాజు కాల్చివేసినప్పుడు ప్రభువు ఏ విధముగా స్పందించెను? యిర్మీయా 36:27-28
2. యిర్మీయా 36:32 ప్రకారము, రెండవ గ్రంథపు చుట్ట మరింత విస్తరింపబడినట్లు కనబడుచున్నది. రెండవ చుట్టలో ఏమి చేర్చబడియుండవచ్చునని మీరు తలంచుచున్నారు?
3. మానవ కుటుంబముతో దేవుడు వ్యవహరించిన విధానమును, ఆయన సందేశములకు వారు చూపిన స్పందనలను చరిత్రగా నమోదు చేయమని తన ప్రవక్తలను నడిపించుటలో దేవుని కనికరము ఏ విధముగా వెల్లడయ్యెను? 1 కొరింథీయులకు 10:6-10
4. 1 కొరింథీయులకు 10:13లో నమోదు చేయబడిన వాగ్దానములో మీకు ఏ ప్రోత్సాహము కనిపించుచున్నది?
5. కీర్తనకర్త దావీదు చేసిన ప్రార్థనను కీర్తనలు 86:3-5లో చదువుడి. ప్రభువు కనికరమును మనకు జ్ఞాపకము చేయు బైబిలులోని మరి ఏ వచనములు కలవు? 1 పేతురు 1:3 మొదలైనవి.